క్లుప్తంగా

సీతారామాలయంలో పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లిలోని సీతారామాలయంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి ఫణీంద్రశర్మ ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడి శ్రీధర్‌గుప్తా, కౌడిపల్లి ఉన్నత పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ జగన్, సంతోష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నాగులమ్మ గుడి వద్ద నూతన సత్రం



సత్రం ప్రారంభోత్సవంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, తదితరులు

రామాయంపేట(మెదక్): పట్టణంలోని పాండవ చెరువుకట్టపై కొలువైన నాగులమ్మ గుడి వద్ద నూతనంగా నిర్మించిన సత్రాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న సత్యనారాయణరావును చైర్మన్ ప్రశంసించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాదగిరి, నేతలు కిషన్, గురువయ్య పాల్గొన్నారు.

భజన సామగ్రి బహూకరణ

చిలప్‌చెడ్(నర్సాపూర్): చండూర్‌లోని హనుమాన్ ఆలయ భజనమండలికి శనివారం గ్రామానికి చెందిన సంగన్నగారి గోవర్ధన్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, లకుడారం సదాశివరెడ్డి, సాయిరెడ్డిగారి సాయిచరణ్‌రెడ్డి, పెద్దగొల్ల మురళిలు భజన సామగ్రి బహుకరించారు.

ఏడుపాయలకు ప్రత్యేక బస్సులు



నర్సాపూర్ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్

నర్సాపూర్: నర్సాపూర్ నుంచి ఏడుపాయల వరకు ఆర్టీసీ అధికారులు శనివారం ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని నర్సాపూర్ నుంచి ఎనిమిది బస్సులను ఏడుపాయలకు నడిపారు. ఈనెల 21 వరకు ప్రత్యేక బస్సులు నడుపుతామని తెలిపారు.

ఆర్థికసాయం

కొల్చారం(నర్సాపూర్): ప్రమాదవశాత్తు మండల పరిధిలోని రంగంపేటకు చెందిన మంగలి నర్సింలు పూరిల్లు ఇటీవల కాలిపోయింది. విషయం తెలుసుకున్న మెదక్ పట్టణానికి చెందిన మెడికల్ షాప్ యజమాని పిప్పిరి రవీందర్ శనివారం అవసరమైన వంట పాత్రలు, బియ్యం, కొత్త బట్టలు, కొంత నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ దుర్గేశ్, బీఆర్‌ఎస్ నాయకులు రవీందర్‌గౌడ్, బండి రమేశ్, చెన్నయ్య పాల్గొన్నారు.

శనీశ్వరాలయంలో పూజలు



పూజలు చేస్తున్న బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, తదితరులు

కౌడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్నలోని శనీశ్వరాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పురోహితులు ఉమాశంకరశర్మ, రవిప్రసాద్‌శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కాజిపేట రాజేందర్, బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ పాల్గొని శనేశ్వరునికి తైలాభిషేకం నిర్వహించారు.

విద్యార్థినులకు సైకిళ్లు అందజేత



విద్యార్థినులకు సైకిళ్లు అందజేస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): జెడ్పీటీసీ సభ్యుడు పబ్బ మహేశ్‌గుప్తా జన్మదినం సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకుడు ప్రణీత్‌రెడ్డి విద్యార్థినులకు సైకిళ్లు అందజేశాడు. గోమారం ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10మంది విద్యార్థినులకు మహేశ్‌గుప్తా చేతుల మీదుగా సైకిళ్లు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్యమాధవరెడ్డి, ఎంపీటీసీ నర్సింహారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

హరహర మహాదేవ...



సిద్ధిరామేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ సుభాశ్‌రెడ్డి

- శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు
- ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు

నర్సాపూర్: హర హర మహాదేవ శంభోశంకర అంటూ భక్తుల స్మరణలతో ఆలయాలన్నీ మార్మోగాయి. పట్టణంలోని పురాతన శివాలయంలో ఆలయ అర్చకుడు వీరప్పగురూజీ ఆధ్వర్యంలో భక్తులు శివుడికి పూజలు చేశారు. మల్లన్న ఆలయం, ఇతర ఆలయాల్లో సైతం భక్తులు ఉదయం నుంచి పూజలు చేసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఏడుపాయల దుర్గభవాని దర్శనానికి వెళ్లే భక్తులు సైతం ఇక్కడ పండ్లు ఇతర పూజా సామాన్లు కొనుగోలు చేశారు.

రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

చిలప్‌చెడ్(నర్సాపూర్): చండూర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ వినోదరెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. జగ్గంపేటలోని స్వయంభూ లింగాన్ని రకరకాల పూలతో అందంగా అలంకరించారు.

మనోహరబాద్(తూప్రాన్): కాళ్లకల్ బంగారమ్మ దేవాలయం వద్ద ఉదయం నుంచి భక్తులు బారులు తీరి అమ్మవారిని దర్శించుకున్నారు. శివాలయంలో లింగార్చన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెట్లగౌరారంలో చెల్మనాయగుట్టలో మహిళలు బోనాలతో స్వామికి నైవేద్యం సమర్పించారు. లింగారెడ్డిపేట్‌లో రాజరాజేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎమ్మెల్సీ శేరి పూజలు

మెదక్ రూరల్: మెదక్, హవేళిఘణాపూర్ మండలాల్లో మహాశివరాత్రి పూజలు నిష్టతో జరిగాయి. మంబోజిపల్లి శ్రీ మల్లిఖార్జునస్వామి ఆలయం, రాజ్‌పల్లి శివాలయం, పేరూర్ శ్రీ సరస్వతి ఆలయం హవేళిఘణాపూర్ శ్రీ రాజరాజేశ్వరఆలయం, రాజ్‌పేట కాశీ విశ్వనాథుని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హవేళిఘణాపూర్ మండలం ముత్తాయికోట గ్రామంలో గల సిద్ధిరామేశ్వర స్వామి ఆలయాన్ని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి కుటుంబ సమేతంగా సందర్శించారు. వేదపండితుల ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు.

151 జంటలతో రుద్రాభిషేకం

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని శ్రీసోమేశ్వరాలయం వద్ద 151 జంటలతో ఏర్పాటు చేసిన రుద్రాభిషేక కార్యక్రమం శివనామస్మరణతో మారుమ్రోగింది. గ్రామ సర్పంచ్ రాజిరెడ్డి దంపతులు గణపతి హోమంతో ఆలయ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. సంగమేశ్వరశర్మ, శివప్రసాద్‌శర్మ వేదప్రవచనాలు చేశారు. ఎంపీటీసీ రాధిక కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ జీవన్, మాజీ సర్పంచ్‌లు శ్రీమన్‌రెడ్డి, రామకిష్టయ్యలు, ఆలయ కమిటీ సభ్యులు బంజె రాజేశ్వర్ పాల్గొన్నారు.

తూప్రాన్: మహా శివరాత్రిని పురస్కరించుకొని శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారుమోగాయి. ఉదయం నుంచి భక్తులు శివుడిని దర్శించుకునేందుకు పోటెత్తారు. పండ్లు కొనేందుకు పోటీ పడ్డారు. ఇదే ఆసరాగా పండ్ల వ్యాపారులు అమాంతం ధరలను పెంచేశారు. పూలు, పండ్ల దుకాణాల వద్ద రద్దీ నెలకొంది.

రామాయంపేట(మెదక్): మండలంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో శివాలయాలు పండుగ శోభ సంతరించుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అక్కన్నపేట శివాలయంలో ఆలయ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



కౌడిపల్లి: చెరుకు రసంతో శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

కొప్పోల్‌లో భక్తుల రద్దీ

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలో కొప్పోల్ ఉమా సంగమేశ్వర దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా సంగమేశ్వరునికి భక్తులు ప్రత్యేక పూజలు చేపట్టారు ఆలయ కోనేటిలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. శివ భక్తులు దీక్షలు విరమించారు. ఆదివారం ఎడ్లబండ్ల ఊరేగింపు నిర్వహించనున్నారు. నారాయణఖేడ్ ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు.

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లిలోని మల్లికార్జున స్వామి ఆలయంలో 108 లీటర్ల చెరుకురసంతో శివలింగానికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పురోహితుడు రాజేశ్వరశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించగా, గోకుల్ యాదవ సంఘం సభ్యులు భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేశారు.

నర్సాపూర్: నర్సాపూర్‌లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు శివుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



శివ్వంపేట(నర్సాపూర్): చాకరిమెట్లలో శివుడి అవతారంలో ఆంజనేయస్వామి

నర్సాపూర్ రూరల్: గొల్లపల్లిలోని కేతకి మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ ఫౌండర్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వాల్దాస్ మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలోని వీరభద్రాలయం, శివాలయం, రంగంపేటలోని సంగమేశ్వరాలయం, మల్లికార్జునస్వామి ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. రంగంపేట ఆలయంలో శివపార్వతుల కల్యాణ వేడుకలను వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు.

శివ్వంపేట(నర్సాపూర్): శివ్వంపేటతో పాటు అన్ని గ్రామాల్లో ఉదయం నుంచి సాయత్రం వరకు శివాలయాలు భక్తులతో నిండిపోయాయి. శివ్వంపేటలోని బగలాముఖీ శక్తిపీఠం, ఉమామహేశ్వరస్వామి, గూడూర్‌లోని సోమేశ్వరస్వామి, పెద్దగొట్టిముక్లలోని సంగమేశ్వరస్వామి, గోమారంలోని రామేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. చాకరిమెట్ల ఆంజనేయస్వామిని పూజారులు శివలింగం ఆకారంతో అలంకరించారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రమైన చేగుంట శివాలయంతో పాటు ఉల్లితిమ్మాయిపల్లి, రాంపూర్ శివాలయాల్లో పూజలు నిర్వహించారు.



చిన్నశంకరంపేట శ్రీసోమేశ్వరాలయంలో రుద్రాభిషేకంలో 151 జంటలు



నర్సాపూర్ శివాలయంలో భక్తుల రద్దీ



చందూర్: ఆలయంలో కుటుంబసభ్యులతో ఎంపీపీ వినోదరెడ్డి



చేగుంట: రాంపూర్ శివాలయానికి గండదీపాలతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు



తూప్రాన్‌లో క్యూ కట్టిన భక్తులు



నర్సాపూర్ శివాలయానికి బారులుదీరిన భక్తులు

హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్



మాట్లాడుతున్న మురళీయాదవ్

కొల్చారం(నర్సాపూర్): ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ అన్నారు. రంగంపేటలో ప్రజాగోస-బీజేపీ భరోసాపై స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథి హాజరైన మురళీ యాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర పథకాలను తమ పథకాలుగా చెప్పుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. సమావేశంలో బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మండల అధ్యక్షుడు దయాకర్‌గౌడ్, నాయకులు వెంకటేశం, గిరి పాల్గొన్నారు.

భారతి సిమెంట్ ఆధ్వర్యంలో వాటర్ ప్యాకెట్ల పంపిణీ



మంచినీటి ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న భారతి సిమెంట్ కంపెనీ ప్రతినిధులు

పాపన్నపేట (మెదక్): ఏడుపాయల జాతరలో భక్తులకు భారతి సిమెంట్ కంపెనీ తరపున శనివారం ఉచితంగా వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పదేళ్లుగా భక్తులకు వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నామని ఈ సందర్భంగా భారతి సిమెంట్ కంపెనీ ప్రతినిధులు తెలిపారు. జాతర జరిగే మూడు రోజులు భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం భారతి సిమెంట్ కంపెనీ మార్కెటింగ్ వీపీ మల్లారెడ్డి, ఏవీపీ కొండల్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ సతీష్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ బాలగంగాధర్‌రెడ్డి, టెక్నికల్ ఆఫీసర్ శ్రీధర్, మెదక్ డీలర్ శ్రీ రామలింగేశ్వర ఫర్టిలైజర్ ప్రొపెయిర్‌లింగమూర్తి పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తిచేయాలి

శివ్వంపేట(నర్సాపూర్): మినీ ట్యాంక్‌బండ్ పనులు త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. ఎదుల్లాపూర్ పంచాయతీ పరిధిలోని రూ.40 లక్షల చేస్తున్న అభివృద్ధి పనులను ఎంపీపీ శనివారం పరిశీలించారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చెరువు కట్ట వెడల్పు, మొక్కల పెంపకం చేపట్టేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. రెండు నెలల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా కృషి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు రవినాయక్, ఎంపీటీసీ గోవింద్‌నాయక్ ఉన్నారు.



వాకింగ్ ట్రాక్ పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ

పద్మశాలీలు ఐకమత్యంగా ఉండాలి



మార్కండేయుని చిత్రపటాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ

పెద్దశంకరంపేట(మెదక్): పద్మశాలీలు ఐకమత్యంగా ఉండాలని పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు శనివారం పెద్ద శంకరంపేటలో పద్మశాలి సంఘం వార్షిక సమావేశంలో మార్కండేయుని, పద్మశాలి వంశ వృక్షం చిత్రపటాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు, పేట పట్టణ అధ్యక్షుడు మల్లేశం, బాధ్యులు జంగం గ్రాఘువులు, పడల రవీందర్, లింగం తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమాన్ ప్రారంభం



కమాన్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, తదితరులు

రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన మల్లికార్జునస్వామి ఆలయ కమాన్‌ను శనివారం జెడ్పీటీసీ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి యాదవ సంఘం సభ్యులతో పాటు కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మైలారం బాబు, ఉప సర్పంచ్ యోగి, సహకార సంఘం చైర్మన్ శంకర్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు రాజేశ్, తౌర్యానాయక్, మల్లేశంగౌడ్, రాంరెడ్డి, రాజేందర్‌రెడ్డి, యాదవ సంఘం ప్రతినిధులు రాజు, ఎల్లం, మహేశ్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

భాగ్యరెడ్డివర్మ సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న నాయకులు

గజ్వేల్‌రూరల్: విద్య విప్లవాన్ని సృష్టించిన భాగ్యరెడ్డివర్మ సేవలు మరువలేనివని దళిత, ప్రజాసంఘాల నాయకులు అన్నారు. హిందూ ఉద్యమ పితామహుడు భాగ్యరెడ్డివర్మ 84వ వర్ధంతి సందర్భంగా శనివారం గజ్వేల్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అణగారిన వర్గాలు, బాలికల కోసం పాఠశాలలను ప్రారంభించి విద్యనందించిన పూలే దంపతుల స్ఫూర్తితో భాగ్యరెడ్డివర్మ హైదరాబాద్‌లో పాఠశాలను ప్రారంభించి విద్యనందించారన్నారు. జగన్మిత్రమండలి, మన్యసంఘం, సంఘసంస్కార నాటకమండలి, అహింసా సమాజాలను స్థాపించి హైదరాబాద్ ప్రాంతంలో సంఘ సంస్కరణలకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు తుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్‌టీఎస్ నాయకులు పొన్నాల కుమార్‌మాదిగ, తెలంగాణ అంబేడ్కర్ సంఘం నాయకులు చిప్పల యాదగిరి, మాల మహానాడు యువజన నాయకులు నీరుడి స్వామి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న నిర్వహణ కమిటీ సభ్యులు

సిద్దిపేటజోన్: శివాజీ జయంతి సందర్భంగా బీఆర్‌ఎస్ యువజన, విద్యార్థి, శివాజీ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ తరలిరావాలని ప్రతినిధులు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో రంగధాంపల్లి శ్రీనివాస్, మెర్గ్ మహేశ్, జువ్వన కనకరాజు, గరిపల్లి మహిపాల్ గౌడ్, తీపి మహేశ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో కూడా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ కొనసాగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు రంగధాంపల్లి హనుమాన్ ఆలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందని, పట్టణ వీధుల గుండా వేంకటేశ్వర ఆలయం శివాజీ చౌక్ వరకు కొనసాగుతుందని తెలిపారు. ర్యాలీ నేపథ్యంలో పట్టణంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో విస్తృతంగా శివాజీ మహారాజ్ ప్రతిమలతో కూడిన ఫ్లెక్సీలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.

సీఎం కేసీఆర్ ప్రధాని కావాలి

జగదేవ్‌పూర్(గజ్వేల్): సీఎం కేసీఆర్ దేశ ప్రధాని కావాలని కోరుతూ అక్బర్‌పేట–భూంపల్లి మండలంలోని ఖాజీపూర్ గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు చేపట్టిన పాదయాత్ర రెండోరోజు జగదేవ్‌పూర్‌కు చేరుకుంది. మాజీ ఏఎంసీ చైర్మన్ బాపురెడ్డి, జిల్లా నాయకులు భూపతిగౌడ్ వారి పాదయాత్రకు సంఘీభావం తెలిపి, పాదయాత్ర చేస్తున్న కార్యకర్తలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు